



## నేడు మహాలక్ష్మమ్మ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు

**తోటపల్లిగూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త** మండలంలోని ఈదూరుగ్రామంలో శ్రీ మహాలక్ష్మీ దేవి ఉత్సవం శుక్రవారం వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు.

ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు అభిషేకాలు, లక్ష్మీ సహస్రనామ పూజలు, ఉదయం 10గంటల నుంచి అమ్మవారిని హంస వాహనంపై తప్పెట్లు తాళాలు, కోలాటాల నృత్య ప్రదర్శనలతో గ్రామోత్సవం, సాయంత్రం 6గంటలకు అమ్మవారికి చలిపిండి, పానకాలు, సాయంత్రం 7గంటలకు పూలంగి సేవతో అలంకరిస్తారని తెలిపారు. భక్తులు ఈ అవకాశం ఉపయోగించుకొని దైవ కృపకు పాత్రులు కావాలని కోరారు.

## విలువైన స్థలాలు అమ్మరాదు



**కోవూరు , ఆగస్టు 17 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ కోట్లాది రూపాయలు విలువ చేసే పొలాలు కొని వాటిని మౌళిక వసతులు కల్పించి ఇళ్ల ప్లాట్లుగా ఇచ్చారని అటువంటి విలువైన స్థలాలను పొందిన లబ్దిదారులు అమ్మరాదని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని కాపువీధి, తదితర ప్రాంతాల్లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇటువంటి మంచి ఉద్దేశాన్ని ఇవ్వలేదని, అప్పట్లో జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసిన వారికే ఈ ఇళ్ల ప్లాట్లు వచ్చేవని, ప్రస్తుతం అటువంటి పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వ పథకాలను ఇళ్ల ముంగిటికి చేర్చేందుకే సచివాలయ వ్యవస్థలకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టరన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్లు పొందాలంటే పంచాయతీ ఆవరణంలో ఎండలలో సైతం వేచి ఉండాల్సి దుస్థితి ఉండేదని, ప్రస్తుత జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వేకువజామునే తలుపు తట్టి మరీ వలంటీర్లు పింఛన్లు అందజేస్తున్నారన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి ప్రజల అండదండలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి బుక్‌లెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణరెడ్డి మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత , కోవూరు సర్పంచ్ వై. విజయ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీహరి, సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, రాష్ట్ర బొందిలి సంఘం కార్పొరేషన్ చైర్మన్ కిషోర్‌సింగ్, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి,నల్లపరెడ్డి రాహిన్‌రెడ్డి, ఏపీఎం వెంకటస్వామి, , పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వైసీపీ నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, జుబేర్‌బాషా, వెంకటరమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్,వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, మోషా, శివకుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీధర్, రాజగోపాల్, శివకుమార్‌రెడ్డి, వంశీ, నాగరాజు, శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు 14 సంవత్సరాల పాలనలో అభివృద్ధి శూన్యం



**కావలి, ఆగస్టు 17 ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 14 సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం కావలి పట్టణ 18వ వార్డులో వార్డు ఇన్‌చార్జ్ షేక్ అబ్దుల్లా ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేశారు. ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలియజేయాలని కోరారు. సిమెంటు రోడ్లు వేశారని కానీ మురుగు నీరు వెళ్లడానికి సైడు కాలువలు లేక, కరెంటు స్తంభాలు లేక ఎంతో ఇబ్బందులు పడుతూ రాత్రి పూట దోమలు, పాములతో భయబ్రాంతులకు గురవుతున్నామని మహిళలు ఎమ్మెల్యేకు తెలిపారు. సంబంధిత అధికారులను, మున్సిపల్ కమిషనర్‌ని పిలిచి వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అబద్దపు హామీలతో నారా చంద్రబాబునాయుడు మోసం చేశాడని మరలా మోసం చేయడానికి వస్తున్నాడని వాటిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. రాబోయేది కూడా ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి రావడం ఖాయమని తెలిపారు. 18వ వార్డులో ప్రతి ఇంటికి వెళ్లినప్పుడు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి మహిళలు హారతులు పట్టి దిష్టితీసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్,వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్, కుందుర్తి శ్రీనివాసులు, మండలి కృష్ణారావు, షేక్ నాయబ్‌రసూల్, పేరం వెంకటేశ్వర్లు, నాగేశ్వరమ్మ, తిరివీధి ప్రసాద్, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, వేమిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సామూహిక వరలక్ష్మీ వ్రతంకి ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోండి



**బుచ్చి ఆగస్టు 17 ప్రభాతవార్త** శ్రావణమాసం పురస్కరించుకొని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో శ్రావణ మాసం సందర్భంగా ఈనెల 25 వ తేది సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,ఆలయ ఇఒ డబ్బుగుం వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు సామూహిక వరలక్ష్మీ వ్రతం ప్రారంభం అవుతుందని వారు తెలిపారు. వ్రతంలో పాల్గొనదలిచిన వారు ఆన్‌లైన్‌లో లేదా,గుడిలో టికెట్ తీసుకొని వ్రతంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు పిలుపునిచ్చారు.

## మూడో రైల్వేలైన్‌పై రైలు నడిపిన అధికారులు

**మనుబోలు,ఆగస్ట్17,ప్రభాతవార్త:**మనుబోలు, గూడూరు మద్య కొత్తగా నిర్మించిన మూడోరైల్వేలైనుపైన గురువారం సాయంత్రం రైలు నడిపారు.సౌత్ సెంట్రల్ రైల్వే సేఫ్టి కమీషనర్ ప్రణవ్‌జీవసక్సేన(సి.ఆర్.ఎస్) వచ్చి మూడో రైల్వేలైన్‌పైన ప్రయోగాత్మకంగ పరిశీలించారు.మనుబోలు గూడూరు మద్య పంపలేరువద్ద పదిఅడుగుల ఎత్తులో మూడు కిలోమీటర్ల దూరంలో పెద్ద రైల్వేవంతెన నిర్మించిన సంగతి తెలిసిందే.బుదవారం లాంచనంగ రైల్వేలైన్ ప్రారంబించిన సంగతి తెలిసిందే ఈప్రయత్నంలో గురువారం సేప్‌టీకమీషనర్ సౌత్‌సెంట్రల్ రైల్వే ఉన్నతాదికారులు కమీషనర్ వెంట పరుగులు పెట్టారు.2019వ సంవత్సరంలో ప్రారంభమైన మూడవరైల్వేలైను పనులు 2020వ సంవత్సరంలో కరోనాతో విఘాతం ఏర్పడింది.ఎట్టకేలకు రైల్వే అదికారులు ఊపిరిపీల్చుకున్నారు.

## వల్లూరు పంచాయతీ టీడీపీకి కంచుకోట



**ముత్తుకూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త** ఎన్నికలు ఎప్పుడు జరిగినా సరే వల్లూరు పంచాయతీ టీడీపీకి కంచుకోటని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని వల్లూరు పంచాయతీలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే ఉద్యోగ ఉపాధి మెండుగా ఉంటాయన్నారు.వైసీపీ పాలనలో అవినీతి రాజ్యం వెళుతుందని తెలిపారు.సంక్షేమ పథకాల అమలు,ఇళ్లస్థలాలు వంటి విషయాల్లో పక్షపాత ధోరణి వైసీపీ అవలంభిస్తుందని ఇది మంచి పద్ధతి కాదన్నారు.అధికారంలోకి రాగానే పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బోమి సురేంద్ర,మండల అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి,పల్లికొండ సీనయ్య,మహేష్,సునీల్,ఆలిముత్తు,కొత్తపల్లి రమేష్‌శర్మ,దీనయ్య,అక్కయ్యగారి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# దసరా నాటికి అర్హులందరికి టిడ్కో గృహాలు



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 17, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తూ పేదలందరికి సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా రూపొందిస్తున్న టిడ్కో గృహాలను దసరా నాటికి అందజేసేలా ప్రణాళికలు పూర్తి చేస్తున్నామని, నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అర్హులందరికి గృహాలను అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ వెల్లడించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని ఏపీజే అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన టిడ్కో గృహాల సమావేశంలో మంత్రి పాల్గొని అధికారులతో సమీక్షించారు. సుమారు 8 వేలకు పైగా టిడ్కో గృహాలు నిర్మాణ పనులన్ని పూర్తి చేసుకుని లబ్దిదారులు స్వాధీనం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, గృహ సముదాయాలకు అవసరమైన మంచినీటిని శాశ్వత ప్రాతిపదికన అందించేందుకు అవసరమైన నిధులను కేటాయించేలా చర్చించామని తెలిపారు. గృహసముదాయాలకు అవసరమైన డ్రెయిన్లు, కాలువల నిర్మాణం, పచ్చదనం, విద్యుత్ సదుపాయం, రోడ్లు, రవాణా తదితర అన్ని మౌలిక సదుపాయాలను కల్పించనున్నామని మంత్రి స్పష్టం చేశారు. టిడ్కో గృహాలకు అవసరమైన మురుగునీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చడంతో పాటుగా సాంకేతికపరమైన అంశాలను పరిగణలోకి తీసుకుని అనుమతులను మంజూరు చేశామని, వారం రోజుల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాలు అందుబాటులోకి వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోనున్నారని మంత్రి ప్రకటించారు. వేగంగా విస్తరిస్తున్న నెల్లూరు నగరానికి అనుకూలంగా అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు నుడా, మున్సిపల్ కార్పొరేషన్ సంస్థలను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులను వేగవంతం చేయనున్నామని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో నెల్లూరు నగర నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి, కమీషనర్ వికాస్ మర్మత్ అన్ని విభాగాల అధికారులు, కార్పొరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 17, ప్రభాతవార్త** గ్రామస్థాయిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద చేపడుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జడ్పీచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధికారులను ఆదేశించారు. గురువారం జడ్పీ సమావేశ మందిరంలో జడ్పీచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన స్థాయి సంఘ సమావేశం జరిగింది. ఈ స్థాయి సంఘాల సమావేశాల్లో ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వివరించడంతో పాటు ఆయా కార్యక్రమాల ద్వారా చేపడుతున్న పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు, జడ్పీచైర్‌పర్సన్‌కి, ఆయా స్థాయి సంఘాల్లో సభ్యులుగా ఉన్న జడ్పీటీసీ సభ్యులకు తెలియజేయడం జరిగింది. క్షేత్ర స్థాయిలో ఉన్న పలు సమస్యలను ఈ సందర్భంగా స్థాయి సంఘాల సభ్యులు జడ్పీచైర్‌పర్సన్ దృష్టికి తీసుకురావడం జరిగింది. జడ్పీచైర్మన్ స్పందిస్తూ సభ్యులు సమావేశంలో తెలిపిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని, త్వరితగతిన బిల్లులు చెల్లించేలా అధికారులకు సూచించారు. గ్రామాల్లో బోర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరు చేసిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, పంచాయతీ రాజ్ ఎస్ఈ అశోక్‌కుమార్, డ్వామా పీడీ వెంకటరావు, హౌసింగ్ పీడీ నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగవర ప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్ఈ వెంకట సుబ్బయ్య, మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు, సంబంధిత శాఖల అదికారులు, స్థాయి సంఘాల్లో సభ్యులు ఉన్న జడ్పీటీసీ సభ్యులు, ఇందుకూరుపేట జడ్పీటీసీ సభ్యులు శ్రీహరికోట జయలక్ష్మమ్మ, ఏఎస్‌పేట జడ్పీటీసీ సభ్యులు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, రావూరు జడ్పీటీసీ సభ్యులు చిగురుపాటి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## చెప్పిందే చేసే సీఎం జగన్



**నెల్లూరు సిటీ, ఆగస్టు 17, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం తాను చెప్పిందే చేస్తారని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసిన సందర్భంగా నెల్లూరు వైసీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో కాంట్రాక్టు ఉద్యోగుల జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు సునీల్, జనరల్ సెక్రటరీ కోటేశ్వరావు తదితరులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ 23 ఏళ్లుగా కాంట్రాక్టు ఉద్యోగుల కలలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారం చేశారన్నారు. పాదయాత్రలో భాగంగా తనదృష్టికి వచ్చిన కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను మేనిఫెస్టోలో పొందుపరిచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల ద్వారా పరిష్కారం చేసి చూపిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. ఏళ్ల తరబడి ఉద్యోగ భద్రత కరువై నెలనెల జీతాలు సరైన సమయానికి అందక మానసిక ఒత్తిడికిలోపై కాంట్రాక్టు ఉద్యోగులు సీఎం సాహసోపేత నిర్ణయంతో పండుగ చేసుకుంటున్నారని అన్నారు. గత ప్రభుత్వాలు కమిటీలతో కాలయాపన చేశాయని సమస్యలకు పరిష్కారం దొరక్క ఏళ్లు గడిచిపోయాయన్నారు. రెండు నెలల క్రితం ప్రభుత్వ నిబంధనల మేరకు పది వేల మంది అర్హత సాధించారని మిగిలిన వారి అభ్యర్థన మేరకు పూర్తి స్థాయిలో ఉద్యోగులను రెగ్యులర్ చేస్తున్నట్లు సీఎం ప్రకటించారని తెలిపారు. సీఎం నిర్ణయంతో కాంట్రాక్టు ఉద్యోగుల్లో వారి కుటుంబాల్లో సంతోషం వెల్లివిరిసిందన్నారు. డీఎస్సీ ద్వారా వేలాది ఉద్యోగాలు కల్పించడం, కోవిడ్ సమయంలో నష్టాల్లో కూరుకుపోయిన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, వైద్య విధాన పరిషత్‌లో 11వేల మందిని ప్రభుత్వంలో తీసుకోవడంతో పాటు లాంగ్వేజ్ పండిట్స్, పీఈటీలను స్కూల్ అసిస్టెంట్‌గా నిర్మించిన ఘనత సీఎంకే దక్కిందని అన్నారు. నూతనంగా ఎంఈఓలను నియమించడం, మహిళ ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన సెలవులను ఇవ్వడం వంటి ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. అమ్మ ఒడి, గోరుముద్ద వంటి సంక్షేమ పథకాలతో పాటు లక్షల రూపాయల ఖర్చు చేసి డిజిటల్ బోర్డు వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. విద్యా వ్యవస్థకు అధిక ప్రాధాన్యత కల్పించే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో తాను ఎమ్మెల్సీగా పని చేయడం పట్ల గర్విస్తున్నానని తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ అని గుర్తు చేశారు. అనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## విద్యావ్యవస్థలో విప్లవాత్మ మార్పులు చేసిన ఘతన ముఖ్యమంత్రిదే



**నెల్లూరు,ఆగస్టు17 ప్రభాతవార్త-విద్య** పేద, బగుడు, బలహీన వర్గాలకు సైతం ఉన్నతమైన విద్యను అందించాలనే లక్ష్యంతో విద్యావ్యవస్థలో సమూల మార్కులు తీసుకువచ్చిన ఘనత రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిదేనని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. గురువారం నగరంలోనిస్థానిక నవాబుపేట బివిఎస్ బాలికల మున్సిపల్ ఉన్నతపాఠశాలలో రూ.2.9 కోట్లతో నిర్మించిన షటిల్,బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం, బాస ్కట్‌బాల్ కోర్టు, నూతన కాంపౌండ్‌వాల్ ప్రారంబోత్సవంలో ఆయన ముఖ్యతిధిగా పాల్గొని ప్రారంభించారు. అలాగే నగరంలోని అనేక ప్రాంతాల్లో సుమారు 6.27 కోట్లతో నిర్మిచ తలపెట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు విద్య,వైద్యం, వ్యవసాయం, క్రీడలు వంటి వాటికి తమ ప్రభుత్వ హయాంలో పెద్దపీట వేశామన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో సుమారు 15శాతానికి పైగా నిధులను విద్యా వ్యవస్థకే ఇవ్వటం జరిగిందన్నారు. విద్యార్థులకు మేనమామగా ఉన్నత మైన విద్యను అందించేందుకు నిరంతరం ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారని తెలిపారు. జబాబుదారీతనం, పాదర్శకతకు తమ ప్రభుత్వం నిదర్శనమన్నారు. విద్యార్థులకు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. విద్యార్దులకు విద్యతోపాటూ క్రీడలుకూడా అవసరమని, అందరూ విదిగా క్రీడలు, వ్యాయామాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. పట్టనీకరణ రోజురోజుకు పెరుగుతుందని, గ్రామం, పట్టనం అనే తేడా లేకుండా అందరికి అన్నీ మౌళిక సదుపాయాలు అందించేందుకు కృషిచేస్తున్నామన్నారు. పట్టణాల్లో శుభ్రతను మెరుగుపరచేందుకు స్వచ్ఛ సర్వేక్షన్, క్లాప్,క్లీన్‌ఆంధ్రా, పిట్ ఆంధ్రా తదితర కార్యక్రమాలను అమలు చేయటం జరుగుతుందన్నారు. అనంతరం ఎమెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం విద్యార్థులకు అదృష్టంగా మారిందని, ప్రైయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాటశాలల రూపురేఖలు, చదువు మారిపోయాయన్నారు. విదేశీ విద్యను అత్యధికంగా విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో టోఫెల్ విద్యను పాఠశాల స్థాయిలోనే ఇనుమడింపచేసేందుకు చర్యలు తీసుకోవటం అభినందనీయమన్నారు. విద్యా వ్యవస్థలో 65వేల కోట్ల రూపాయలు మౌలిక వసతుకు ఖర్చు చేయటం జరిగిందన్నారు.నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతు రాష్ట్రంలో ఏ ప్రభుత్వ పాఠశాలల్లో లేని విధంగా 2.09 కోట్లతో బివిఎస్ పాఠశాలలో బ్యాడి మ్మంటన్ ఇండోర్ స్టేడియం, బాస్కెట్‌బాట్ కోర్టు ను ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. త్వరలోనే ఆర్ఎస్ఆర్ లో కూడా పుట్‌బాల్ కోర్ట్ ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగరంలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో రూ.2.50 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులతో మొత్తం దేశం మన రాష్ట్రం వైపు చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ కమిషనర్ వికాస్, ఆప్కాఫ్‌చైర్మన్ అనిల్‌బాబు, డిఈఓ గంగా భవాని,డిప్యూటీ కమిషర్ చెన్నుడు, స్థానిక కార్పోరేటర్ కిన్నెర మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు ప్రయత్నిస్తా: కాకాణి



**నెల్లూరు ఆగస్టు 17, ప్రభాతవార్త-వైద్యం** జర్నలిస్టులుగా పనిచేస్తున్న అందరికి ఇళ్ళ స్థలాలను నాలుగునెలల్లో ఇచ్చేలా తనవంతు ప్రయత్నం చేస్తానని వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఏపియుడబ్ల్యూజే 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం నగరంలోని మద్రాసు బస్టాండు సమీపంలో ఉన్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖలో ఉన్న మానసిక వికలాంగులకు దుప్పట్లు అందచేసి, రక్తదాన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపియుడబ్ల్యూజే తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని, జర్నలిస్టులకు అత్యవసరమైన పరిస్థితుల్లో అన్నివేళ్ళలో వారిని తను సహాయసహాకారాలు అందించడం జరుగుతోందని కాకాణి తెలిపారు. జర్నలిస్టులకు గత కొన్ని ఏళ్ళుగా ఇళ్ళ స్థలాల సమస్య ఉందని, ఆ విషయం తన దృష్టిలో కూడా ఉందన్నారు. జర్నలిస్టుల ఇళ్ళ సమస్య సుదీర్ఘ కాలంగా ఉన్న సమస్యని, అది తీరని సమస్యగా ఉండకూడదనే ఆలోచనతో, ఇప్పటికే నేను కలెక్టర్‌తో కూడా మాట్లాడడం జరిగిందన్నారు. కలెక్టర్ పరిగణలో ఉందని, పరిశీలనలు మొదలైయ్యాయన్నారు. ం త్వరలోనే మీకు ఇళ్ళస్థలాల మంజూరు చేస్తానన్నారు. ఎమ్మెల్సీ, రెడ్‌క్రాస్ చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ఎంతోమందికి ప్రాణాలను పోస్తోన్న సంస్థన్నారు. అలాగే విపత్తుల సమయంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తున్నామన్నారు. తాను రెడ్‌క్రాస్ చైర్మన్ అయిన నాటి నుంచి ఈ సంస్థకి ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు గాచిందన్నారు. దేశంలో ఉన్న రెడ్‌క్రాస్ సంస్థలతో సరిచూస్తే నెల్లూరు జిల్లా శాఖకి ఉన్నంత పేరు ప్రఖ్యాతులు మరే శాఖకి లేదన్నారు. ఏపీయుడబ్ల్యూజే నాయకులు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెళ్లి రోజున రక్తదానం చేసిన దారా కుటుంబం



**కావలి రూరల్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** ప్రముఖ రంగస్థల కళాకారుడు, భారతీయ జనతా పార్టీ దళిత మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్వేరోస్ రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధికార ప్రతినిధి దారా శ్రీనివాసులు తన పెళ్లి రోజు సందర్బంగా గురువారం కుటుంబ సభ్యులతో కలిసి కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో రక్తదానం చేశారు. దారా శ్రీనివాసులు సతీమణి లక్ష్మి, కుమార్తె కవిత, మేనల్లుడు బొల్లా సారధిబాబు తదితరులు రక్తదానం చేసి రక్తదాతలుగా నిలిచారు. ఈ సందర్బంగా దారా శ్రీనివాసులు మాట్లాడారు. పుట్టిన రోజు, పెళ్లి రోజు లాంటి శుభకార్యాలలో కుటుంబంతో సహా సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం తనకు అలవాటని తరచుగా రక్తదానం చేసి సాటి ప్రాణాలను కాపాడటం కుటుంబ సాంప్రదాయంగా స్వీకరించాలని తెలిపారు. అనంతరం దారా శ్రీనివాసులు దంపతులను రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్, సిబ్బంది దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.

## సత్తా చాటిన నెల్లూరు జిల్లా పారా క్రీడాకారులు



**కావలి రూరల్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** విశాఖపట్నం వేదికగా ఆగస్టు 15వ తేదిన జరిగిన పారా బ్యాట్మింటన్ పోటీలలో నెల్లూరు జిల్లా పారా క్రీడాకారులు తమ సత్తా చాటారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ క్రీడల్లో అత్యధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా క్రీడాకారులు బంగారు పతకం ఒకటి, వెండి ఒకటి, కాంస్య పతకాలు ఆరు సాధించి జిల్లాని మొదటి స్థానంలో నిలిపారు. నెల్లూరు జిల్లాని ఉత్తమ జిల్లాగా ప్రకటించి నెల్లూరు జిల్లా పారా క్రీడల కమిటీ అధ్యక్షులు టి.సి.మాల్యాద్రినాయుడు, కార్యదర్శి కటారి యాదగిరిలకు స్వర్ణ పతకాలు అందజేసి అభినందించారు. ఈ క్రీడల్లో భవాని బంగారు పతకం, చిన్న వెండి పతకం, నాని కాంస్య పథకం, రామ్‌తేజ్ కాంస్యం, సాయిరాం కాంస్యం, పురుషోత్తం చౌదరి కాంస్యం, యాదగిరి కాంస్య పతకాలు సాధించారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన దువ్వూరు కళ్యాణ్‌కుమార్‌రెడ్డి, కొమ్మి ఫౌండేషన్ వారికి నెల్లూరు జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

## రమాదేవికి తెదేపా నాయకుల నివాళులు



**వలేటివారిపాలెం ఆగస్టు 17, ప్రభాతవార్త :** మండలంలోని కాకుటూరు తెదేపా నేత పొడపాటి సుధాకర్ సతీమణి రమాదేవి ఇటీవల మృతిచెందగా గురువారం ఆమె పెద్దకర్మను నిర్వహించారు. ఈ కార యక్రమంలో కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరావు, మాజీ ఎమ్మెల్యే డా॥ దివి శివరామ్, డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావులు పాల్గొని మృతురాలు రమాదేవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం, లింగసముద్రం, కందుకూరు రూరల్, పట్టణం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మినరసింహం, వేముల గోపాలరావు, దామా మల్లేశ్వరరావు, నార్నే రోశయ్య, జనిగర్ల నాగరాజు తదితరులుతోపాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్మికులు ఉద్యోగాలను పర్మినెంటు చేయాలి



**కందుకూరు ఆగస్టు 17, ప్రభాతవార్త :** మునిసిపాలిటీల్లో వివిద హోదాల్లో వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న కార్మికులును వెంటనే పర్మినెంటు చేయాలని మునిసిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు సీఐటీయూ నేత షేక్ గౌస్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. గురువారం మున్సిపాలిటీ మాస్టర్ పాయింట్ వద్ద కార్మికులు జనరల బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. సమస్యల సాధనలోబాగంగా ఈనెల 21వ తేదీ బైక్ ర్యాలీ, 24న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, కార్మికులు సంఖ్యను పనిని ప్రామాణికంగా తీసుకొని పెంచాలని, అనారోగ్యంతో ఉన్న కార్మికుల కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ నేతలు శేషమ్మ, ఎద్దుకొండమ్మ, గడ్డముక్కల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు

## మూడు బ్రాందిషాపులు మూసివేత

**మనుబోలు, ఆగస్ట్17, ప్రభాతవార్త:** మనుబోలు మండలంలో గురువారం సాయంత్రం ఆకస్మాత్తుగ మూడు బ్రాందిషాపులు మూసివేశారు. ఎందుకు షాపులు మూసివేశారో తెలియక షాపులవద్దకు వచ్చిన మందుబాబులు ఆవాక్కయ్యారు. మనుబోలు, పిడూరురోడ్, మడమనూరు ప్రభుత్వ మద్యం దుకాణాలను ఎక్సైస్‌శాఖ సెబ్ అదికారులు గురువారం సాయంత్రం సీల్‌వేశారు. ఈనెల 19వతేది మనుబోలు నాల్గవవార్డు, మడమనూరు ఏడవవార్డు, బండేపల్లి మూడవ వార్డుకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఎన్నికలు ప్రశాంతంగ నిర్వహించడానికి బ్రాందిషాపులు మూసివేస్తున్నట్లు అదికారులు తెలిపారు. దీంతో కాగితాలపూడి బ్రాంది షాపుకు గురువారం సాయంత్రం ముందుబాబులు పోటెత్తారు.

## నేడు మాజీ ఎమ్మెల్యేల రాక

**వింజమూరు, ఆగస్ట్17 ప్రభాతవార్త:** వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ పరిధిలోని తమిదపాడుకు శుక్రవారం ఉదయగిరి టిడిపి మాజీ ఎమ్మెల్యేలు బొల్లినేని వెంకటరామారావు, కంభం విజయరామిరెడ్డిలు హాజరవుతారని టిడిపి మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి పేర్కొన్నారు. తమిదపాడు మాజీ ఎంపిటిసి సభ్యులు మండాది రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ మండాది చినరాఘవరెడ్డి ఆధ్వర్యంలో కాటేపల్లి పంచాయతీ పరిధిలోని పలువురు టిడిపి లో చేరబోతున్నారని తెలిపారు. కావున మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు.

# జగనన్న పధకాలకు విశేషస్పందన

**ఉదయగిరి ఆగస్టు 17 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని తిరుమలాపురం సున్నవారి చింతల గ్రామా లలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నిర్వహించారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు గ్రామస్తుల నుండి ఘన స్వాగతం లభించింది. ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రవేశపెట్టి పథకాలు గురించి వివరిస్తు ఆయా లబ్దిదారులకు జగనన్న పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాలలో గ్రామస్తులతో సమావేశం అయి గ్రామంలోని సమస్యలు గురించి అడిగి వాటిని పరిష్కరించే దిశగా సం బంధిత అధికారులకు సూచనలు చేశారు. మాట్లాడుతు జగనన్న సంక్షేమపథకాలను దృష్టిలో పెట్టుకొని రాబోయే 2024లో జగనన్నను ముఖ్యమంత్రి చేసే విదంగా ప్రతికార్యకర్త ప్రతి లబ్దిదారుడు కృషి



చేయాలనికోరారు. మండలకన్వీనర్ అక్కిబాస్క ర్‌రెడ్డి, ఎంపిటిసి అంబటి బాస్కర్‌రెడ్డి, సర్పంచ్ కృష్ణా, వెంకట సుబ్బా రెడ్డి, శ్రీ నివాసులురెడ్డి తాజుద్దీన్ వైసిపి కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

# బోయిలపాడులో మహాశక్తి

**జలదంకి, ఆగస్ట్17, ప్రభాతవార్త:** మండలం సోమ వరప్పాడు పంచాయతీ పరిధిలోని బోయిలపాడులో గురువారం తెలుగుదేశంపార్టీ మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగ ఎస్.సి కాలనీలో ఇంటింటికి తిరిగి ఆపార్టిమేనిపెస్టో గూర్చి వివరించారు. చంద్రబాబు నాయుడు పాలనలోనే మహిళలకు అన్ని విదాల స్వావలంబన లబించిందని వివరించారు. రుణాలు మంజూరు, పసుపుకుంకుమ వంటి వాటితో వారి ఎదు గుదలకు పాటుపడ్డాడని గుర్తుచే శారు. ప్రస్తుతం రాష్ట్రంలోజగన్‌మోహన్‌రెడ్డి రాక్షస పాలన కొనసాగుతుందని మును పటిలా మహిళలు దీపపుకాంతిలా వెలగాలంటే చంద్రబాబునాయుడ్ని ఆదరించాల్సి న అవసరం ఎంతైనావుందని పిలుపునిచ్చారు. మనభవిషత్ గ్యారెంటీకి చంద్రబాబుతోనేనని విశదీకరించారు. మహాశక్తికి పల్లెప్రాంత మహిళలనుంచి మంచిస్పందన లభిస్తుండడం శక్తి బృందాన్ని అమితానందంలో ముంచెత్తుతుంది. ఈకార్యక్రమంలో జిల్లాపార్లమెంట్ మహిళాకార్యదర్శి నూతలపాటి జయలక్ష్మి, జలదంకి మండల మహిళాఅధ్యక్షురాలు మేదరమెట్ల ప్రశాంతిరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ మహి ళాప్రధానకార్యదర్శి పచ్చా మనీషాచౌదరి, కట్టా పద్మావతి, రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షుడు పులిగుంట మధురెడ్డి, మీజీ అధ్యక్షు డు పూనూరు భాస్కర్‌రెడ్డి, పాచ్చా పెంచల నాయుడు, కంచర్ల వినోద్ నాయు డు, వేదరమెట్ల శేషారెడ్డి, కొత్తపాళెం వెంకటేశ్వరరెడ్డి, స్తానిక నేతలుబి వెంకటనం సారెడ్డి, రఘురామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల నడకదారికి పెన్సింగ్ ఏర్పాటు చేయండి

**కలువాయి ఆగష్టు 17 ప్రభాతవార్త:** కలియుగదైవం శ్రీవెంకటేశ్వరుని దర్శనార్ధం తిరుపతి నుండి తిరుమలకు నడకదారిన వెళ్లే భక్తులకు పూర్తి భద్రత కల్పించవలసని బాద్యత తిరుమలతిరుపతి దేవస్దానం వారిదేనని కలువాయ హిందూదర్మ పరిరక్షణ సమితి, సమరసతా సేవా పౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్బంగా వారు ఒ ప్రకటనలో మాట్లాడుతు నడకదారిన తరచు చిరుతలు వలు మృగాలు, సంచరిస్తుండడం జరుగుతుందని అన్నారు. ఇటీవల ఒ చిన్నారి చిరుత దాడి కారణంగా ప్రాణాలు కోల్పోవడం బాధాకరమైన సంఘటన అని సభ్యులు పేర్కున్నారు. ఇటువంటి ఘటనలతో వెంకన్న భక్తులు భయబ్రాంతులకు గురౌతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు శాశ్విత పరిష్కరంగా నడకదారికి ఇరువైపుల ఇను మెష్‌ను ఏర్పాటు చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందని అన్నారు. భక్తులకు భద్రత భరోసా కల్పించే విధంగా వెంటనే తగు చర్యలు తీసుకోవల్సిందిగా తిరుమల తిరుపతి దేవస్దానం వారిని కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సమరసతా సేవా పౌండేషన్ ధర్మ ప్రచారక్ మల్లికార్జున. కలువాయి హిందుధర్మ పరిరక్షణ సమితి సభ్యులు ఎస్ రామ చంద్రయ్య, విజయ్‌బాస్కర్‌రెడ్డి, చల్లా విశ్వనాద్‌రెడ్డి, ఎస్ కృష్ణయ్య, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి నియోజకవర్గ సోషల్‌మీడియా కన్వీనర్‌గా అన్నవరం



**వింజమూరు, ఆగస్ట్17 ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ ఉదయగిరి నియోజకవర్గ సోషల్‌మీడియా కన్వీనర్‌గా అన్నవరం సురేష్‌ను ఎంపిక చేసినట్లు నియోజకవర్గ కన్వీనర్ కదిరి వెంకటరంగారావ్ పేర్కొన్నారు. గురువారం వింజమూరులో జరిగిన కార్యక్రమంలో కదిరి రంగారావ్ మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ ఉదయగిరి నియోజకవర్గంలో అంచలంచలుగా పార్టీ బలోపేతమవుతుందనా న్నరు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో గ్రామ స్థాయి నుండి మండల, నియోజకవర్గ స్థాయిలో అన్నిపదవుల్లో నాయకులను నియమించి ఎన్నికలకు సన్న ద్ధమవుతున్నారన్నారు. పార్టీలో ఉన్నత ఆశ యంతో పనిచేసేందుకు యువకుడైన సురేష్‌ని యో జకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా నియమిం చామన్నారు. సురేష్ మాట్లాడుతూ తనమీద ఉంచి న నమ్మకా న్ని తనకు అప్పగించిన పదవి పట్ల సం పూర్ణ విశ్వాసంతో పార్టీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

# ఆత్మకూరులో ఎపిడబ్ల్యుజె ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**ఆత్మకూరు, ఆగస్ట్17 ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఎపిడబ్ల్యుజె) నెల్లూరు జిల్లా శాఖ ఆత్మకూ రు ప్రాంత జర్నలిస్టల ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక పాత గవర్నమెంట్ హాస్పెటల్లో జరిగిన ఈరక్తదాన శిబిరాన్ని జిల్లా ఎపిడబ్ల్యుజె ప్రధాన కార్యదర్శి సి.హెచ్. మస్తాన్‌రెడ్డి, ఎపిడబ్ల్యుజె ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజాలు ప్రారంభించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ ఎపిడబ్ల్యుజె 67వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. అన్ని దానాలకన్నా రక్తదానం మిన్న అని వారు పేర్కొన్నారు. ఒక వ్యక్తి నుంచి ఒక యూనిట్ రక్తాన్ని ఆపదలో ఉన్న ముగ్గరి ప్రాణాలను కాపాడుతుందన్నారు. జర్నలిస్ట్‌లు తమ వృత్తి లో ఎంతో వత్తిడితో విధులు నిర్వహిస్తున్నప్పటికీ సామాన్య ప్రజానీకానికి సామాజిక సేవ చేయడంలోను ముందుంటారని ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈప్రాంతానికి చెందిన ఎపిడబ్ల్యుజె జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకా మస్తాన్‌రెడ్డి సారధ్యంలో ఈ ప్రాంతంలో ఎపిడబ్ల్యుజెను బలోపేతం చేసి జర్నలిస్ట్‌లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, ప్రభుత్వ పరంగా అందిస్తున్న అన్ని సౌకర్యాలను కల్పించడంలో ముందుంటామని వారు పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలో ఎపిడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులు సోమా వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఇసిసి సభ్యులు రేవూరు రమణారెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, వేము శ్రీను, సిహెచ్‌వి సుబ్బారావు, మహ్మదాలిలు ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వ హించారన్నారు. ఈకార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా ప్రతినిధి భాస్కర్, ఆత్మకూరు రెడ్‌క్రాస్ సాధిక్, పట్టణంలోని పలు కళాశాలల లెక్చరర్లు,




ఉపా ధ్యాయులు సహాయ సహకారాలను అందించారు. ఈ శిబిరంలో విద్యార్థులు, యువత పాల్గొని ఎక్కువ సంఖ్యలో రక్తదానం చేశారు.

## కలిగిరి సహకాకసంఘఅధ్యక్షులుగా మస్తాన్‌రెడ్డి

**కలిగిరి, ఆగష్టు17, ప్రభాతవార్త;** కలిగిరి సొసైటీ సహకార సంఘం అధ్యక్షులుగా కలిగిరి, జిర్రావారిపాళెంకు చెందిన బొర్రా మస్తాన్ రెడ్డి నియమితులైనారు. ఈసందర్భంగా గురువారం కలిగిరిలోని సహకార సంఘఅధ్యక్షులుగా పదవీ బాద్యతలు స్వీకరించారు. మస్తారెడ్డిచేత సొసైటీ కార్యదర్శి క్రిష్ణారెడ్డి ప్రమాణం స్వీకారం చేయించారు. ఇప్పటి వరకూ ఈపదవిలోఉన్న కాటం రవీంద్రారెడ్డి పదవీకాలం ముగియడంతో బొర్రా ఈ పదవిని చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా మస్తారెడ్డి



మాట్లాడుతూ రైతుబిడ్డగా రైతు ప్రతినిదిగా తమకు ఇచ్చిన ఈగౌరవాన్ని నిలబెడుతానని రైతు సోదరులకు అండగాఉండి సొసైటీ అబివృద్ధికి పాటు పడతానన్నారు. తనకు ఈఅవకాశం కల్పించిన మేకపాటి సోదరులకు, వైయస్సార్ పార్టీకి, కలిగిరి జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డికి రుణపడి ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతుసోదరులు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వసతిగృహాల్లో పరిశుభ్రతపై కలెక్టర్ సమీక్ష






## జగనన్న లే అవుట్లపై సీఎస్ సమీక్ష





## లక్షిత కుటుంబానికి ఎన్ఎస్ఆర్ ట్రస్టు వితరణ



**కోవూరు , ఆగస్టు 17 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన దినేష్ దంపతుల కుమార్తె చిన్నారి లక్షిత చిరుత దాడిలో మృతిచెందడం విధితమే. ఈ మేరకు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా రెండు లక్షల రూపాయలను ఇచ్చి ఆ కుటుంబానికి అండగా ఉంటామని రాష్ట్ర వ్యవసాయ సలహ్వా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి ఆపత్కర సమయంలో గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎన్. శ్రీవాణి, గంగవరం సర్పంచ్ వై. లక్ష్మీకుమారి, మండల వైసీపీ కన్వీనర్ సుబ్బారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు చిరంజీవి, సచివాలయ కన్వీనర్ ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు జ్యోతి, నేతలు రాజా, పూర్ణి, తదితరులు ఉన్నారు.

## కొత్తవారికి తగు ప్రాధాన్యతనిస్తాం



**నెల్లూరు ఆగస్టు 17, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీలో కొత్తగా చేరుతున్న వారికి పార్టీలో వారికి తగు ప్రాధాన్యతను ఇస్తామని టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 30వ డివిజనుకి చెందిన వెస్సాఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు రాము, లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో పెద్దొడు, డిల్లీబాబు, ఏసు వారి మిత్ర బృందం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారిని పసుపుకండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పార్టీ కోసం కష్టపడి 2024లో చంద్రబాబునాయుడుని సీఎంగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, కే హరిబాబు, ఎం రఘు, యానాదయ్య, ఏ శ్రీనివాసులురెడ్డి, మస్తాన్‌నాయుడు, మహేష్, ఖాదర్‌బాషా, వెంకటలక్ష్మి, రమణయ్య, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోచే రీసర్వే రికార్డులు తనిఖీ



**బిట్రగుంట, ఆగస్టు 17 ప్రభాతవార్త** బోగోలు మండల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం కావలి ఆర్డీవో శీనానాయక్ రీసర్వేకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. మండలంలో పూర్తి కావస్తున్న ముంగమూరు, జెపి గూడూరు రెవెన్యూ గ్రామాలకు సంబంధించిన రీసర్వేని కంప్యూటరీకరణ చేసే విధానాన్ని పరిశీలించి పక్కా సూచనలు ఇచ్చారు. ఆయన వెంట తహశీల్దార్ హేమంత్‌కుమార్, సిబ్బంది వున్నారు.

## జగనన్న స్టికర్ వేసిన కర్రలతో కొడితే పులులు పారిపోతాయి



**బుచ్చి ఆగస్టు 17 ప్రభాతవార్త** తిరుమల నడకదారిలో జగనన్న స్టికర్ వేసిన కర్రలతో కొడితే పులులు పారిపోతాయని భక్తులకు కర్రలు ఇవ్వడం వైసిపి తుగ్లక్ పాలనకు నిదర్శమని జనసేన నాయకులు విమర్శించారు.పులల సంచారం పెరిగితే మెట్లకు రెండు వైపుల ఇనుప మెష్ వేయాలన్న జ్ఞానం కూడా వైసిపి నాయకులకు లేదని వారు ఎద్దేవ చేశారు.

కోవూరు నియోజకవర్గం మొత్తం వైసిపినాయకులు సహజ వనరులు దోచుకోవడమే పనై పోయిందని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ విమర్శించారు. బుచ్చిరెడ్డి పాళెం మండలంలోని మినగల్లు గ్రామంలో గ్రావిల్ తవ్వకాలు పరిశీలించిన సందర్భంగా వారు మాట్లాడుతు వైసిపి నాయకులు అదికారంలోకి రాగానే అక్రమార్జనకు తెరలేపారని వారు విమర్శించారు. ఇసుక,గ్రావిల్, మట్టి ఎక్కడబడితే అక్కడ దోచుకోవడం వారి పనైపోయిందని అన్నారు.

తిరుమలలోని చిరుతల సంచారం కూడా సహజవనరుల దోపిడిలో ఒకభాగమేనని వారు విమర్శించారు. అడవుల్లో ఎర్రచందనం తరలించడం కోసం చేస్తున్న శబ్దాలకు శేషాచలం అడవులలో నుండి చిరుతలు బయపడి జనవాసాలలోకి వస్తున్నాయని వారు ఆరోపించారు.వైసిపి నాయకుల దోపిడి ప్రకృతి విలయాలకు కారణమౌతున్నా వారికి చీమకుట్టిన్నట్లు కూడా లేదని విమర్శించారు. అన్ని రంగాలలో వైసిపి పూర్తిగా విఫలమైందని వారు విమర్శిం చా రు.ఈకార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యాక్షులు బద్దిపూడి సుధీర్, కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, సాయి,షారు, కాసిప్,షాజహాన్, ఖలీల్, మౌనిషా, కేశవ,ప్రసన్న తదితరులు పాల్గోన్నారు.

## నేడు గడపగడపకు మన ప్రభుత్వం

**వరికుంటపాడు,ఆగష్టు 17 ,ప్రభాతవార్త :** గడపగడప కు మన ప్రభుత్వం కార్యాక్రమం శుక్రవారం గణేశ్వరపురం గ్రామంలో జరుగుతుందని ఎంపిటిసి సభ్యురాలు సింగంరెడ్డి సృజన ,సర్పంచ్ వడ్లపల్లి తిరుపతి లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య ఉదయగిరి నియోజక వర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గోంటారని కావున మండలంలోని ఎంపిపి,జెడ్పిటిసి సభ్యుడు, మండల పార్టీ కన్వీనర్,ఎంపిటిసి సభ్యులు,సర్పంచ్ లు ,వైకాపా నాయకులు,కార్యకర్తలు,తరలిరావాలని ఎంపిటిసి సభ్యురాలు సింగంరెడ్డి సృజన ,సర్పంచ్ వడ్లపల్లి తిరుపతి కోరారు.

## 19న బోగోలు మండల మీట్

**బిట్రగుంట, ఆగస్టు 17 ప్రభాతవార్త** బోగోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 19వ తేదిన మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపారు. ఎంపిపి మేకల సుజాత ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

## ఓటరు నమోదు ప్రక్రియపై అన్ని పార్టీలతో సమావేశం



**అల్లూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త** ఓటరు నమోదు ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీల సమావేశాన్ని గురువారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. అన్ని పార్టీల నాయకులనుద్దేశించి కమిషనర్ ఫణికుమార్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులకు బిఎల్‌వోలతో బిఎల్ఎలు సహకరించాలని సూచించారు. నాయకులకు ఎటువంటి సందేహాలు వున్నా బిఎల్‌వోలతో మాట్లాడుకొని సమన్వయం చేసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ సుధీర్, పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, ఉస్మాన్ షరీఫ్, తెలుగుదేశం పార్టీ నాయకులు బండి శ్రీనివాసులరెడ్డి, అలగర రమణయ్య, అంబటి రాజేంద్ర, జనసేన నాయకులు కార్తీక్ శర్మ, సిపియం నాయకులు ఎస్.కె.రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్స్ ఆధ్వర్యంలో వస్త్ర, అన్నదానం



**నెల్లూరుటౌన్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద కావ్యనాయక్, వైష్ణవి నాయక్, సమీరా నాయక్, రవితేణినాయక్, పూజానాయక్ తదితర ట్రాన్స్‌జెండర్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షురాలు హాసిని నాయక్ జన్మదిన వేడుకలు సందర్భంగా గురువారం నిరుపేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్న మనిషికి కడుపు నిండా అన్నం పెట్టి ఆకలి తీర్చడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని పేర్కొన్నారు. మానవ సేవయే మాధవసేవ అని మానవునికి ప్రసన్నం చేసుకున్నప్పుడు మాధవుడికి అంటే ఆ భగవంతునికి నేరుగా సేవ చేసినట్లేనని వారు పేర్కొన్నారు. సమాజసేవ కార్యక్రమాలు చేసేందుకకు తాము కూడా భాగస్వాములేనన్నారు. నెల్లూరు నందు ట్రాన్స్‌జెండర్‌లలో 12 మంది పెద్దలు ఉన్నారని వాళ్లందరూ కలిసి హాసిని నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడంలో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే నగరంలో పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలతో పాటు వస్త్రదానం, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. హాసిని నాయక్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆ భగవంతుని తాము ప్రార్తిస్తున్నామన్నారు. రాయలసీమ ట్రాన్స్‌జెండర్స్‌కి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావ్య నాయక్, వైష్ణవి నాయక్, సమీరా నాయక్, రవితేణినాయక్, పూజా నాయక్ , అధిక సంఖ్యలో ట్రాన్స్‌జెండర్స్ పాల్గొన్నారు.

## అమాయక ముస్లీం విద్యార్థులపై పోలీసులు కేసులు బనాయించడం సరి కాదు




**నెల్లూరుటౌన్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** అధికార పార్టీ వర్గాలను ఆనందపరచడానికి అమాయకులైన ముస్లీం విద్యార్థులపై అకారణంగా పోలీసులు కేసులు బనాయించడం సరి కాదని ముస్లీం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియాఉల్ హక్ పేర్కొన్నారు. గురువారం నెల్లూరు నగరంలోని ఆజాద్ సెంటర్‌లోని ఇన్సాఫ్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నెల్లూరు నగరంలో అమా యక ముస్లీం విద్యార్థులను పోలీసు కేసులో ఇరికిస్తున్నారన్నారు. ఇలాంటి చర్యలు ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులు వారి కార్యకర్తలను సంతోషపెట్టడానికి ముఖ్యంగా జెండా వీధి ప్రాంతంలో ఏ చిన్నపాటి గొడవ జరిగినా 307 సెక్షన్ కింద కేసు ముస్లీం విద్యార్థుల మీద పెట్టడం దారుణమన్నారు. చదువుకునే పిల్లలు మంచి భవిష్యత్తు ఉన్న ముస్లీం విద్యార్థులు వీరిలో ఒకరు విదేశాలలో ఉన్నత చదువుల కోసం పోయే సందర్భంలో ఇలా అన్యాయంగా కేసులో ఇరికించడం దుర్మార్గమని చెప్పారు. మొదట ఎఫ్ఐఆర్‌లో 324 సెక్షన్ పెట్టి 307 సెక్షన్‌గా మార్చడం ఇది ముమ్మాటికీ ముస్లీం విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసే కుట్రనే అన్నారు. అసలే ముస్లీంలు ఆర్థిక పరిస్థితిలో కొట్టుమిట్టాడుతుంటే ఎంతో కష్టపడి తమ పిల్లలను ఉన్నత చదువులు అందించాలని, మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఉన్న తల్లిదండ్రుల ఆశలను నీరుగారుస్తున్నారన్నారు. అధికార పార్టీ నాయకులు తమ ఉనికి కోసం, అధికారం కోసం ముస్లీం విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేయడం దుర్మార్గమని, దీనిపై హ్యూమన్ రైట్స్‌ని ఆశ్రయిస్తామని, న్యాయ పోరాటం చేస్తామని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఇన్సాఫ్ అధ్యక్షుడు అజీజ్, సీపీఐ రైతు సంఘం నాయకులు షాన్‌వాజ్, ముస్లీం ఫెడరేషన్ రాష్ట్ర మీడియా ప్రతినిధి ఉమర్, ఎస్‌డిపిఐ నాయకులు మున్వర్, హఫీజుల్లా, ముజాహిద్, అఫ్జల్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు వుంటే తెలియజేయండి



**బిట్రగుంట, ఆగస్టు 17 ప్రభాతవార్త** బోగోలు మండలంలో వివిధ గ్రామాలలో ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు చేసిన తర్వాత ఇంకేమైనా అభ్యంతరాలు వుంటే తమ దృష్టికి తీసుకురావాలని తహశీల్దార్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హేమంత్‌కుమార్ సవరించిన ఓటర్ల జాబితాపై గురువారం మండల రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్తగా మార్పులు, చేర్పులు చేసిన జాబితాలను వారికి అందించి వీటిపై అభ్యంతరాలు వుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎక్కడైనా తప్పుగా నమోదై వుంటే వాటిని తొలగిస్తామన్నారు. సమావేశంలో టిడిపి, వైసిపితో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులు పంటను ఆశించే పురుగులను గుర్తించాలి



**అనంతసాగరం,ఆగస్ట్17ప్రభాతవార్త:** రైతులను పంటను ఆశించే పురుగులను గుర్తించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు దేవసేన తెలిపారు. అనంతసాగరం మండలం లింగంగుంట లోని రైతుభరోసాకేంద్రంలో శుక్రవారం వ్యవసాయ సహాయ సంచాలకులు ఆధ ్వర్యంలో మండల వ్యవసాయాధికారి పి.శ్రీధర్‌రెడ్డి వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు దేవసేనమ్మ మాట్లాడుతూ రైతులు గట్లపై గడ్డి లేకుండా చూడాలని , సస్యరక్షణను అనుసరించి ఈ సీజన్‌లో వరిసాగుచేసే రైతులు పంటను ఆశించే పురుగులను గుర్తించి మందులను పిచికారీ చేయాలని అధిక ఖర్చులు పెట్టకుండా అవసరమైన మందులు మాత్రమే వాడి రైతులు సాగు ఖర్చులు తగ్గించుకోవాలని రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో లింగంగుంట అగ్రికల్చర్ అసిస్టెంట్ వి.నాగేంద్ర, పొలంబడి రైతులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ నామస్మరణే తప్ప అభివృద్ధి పనులపై యావలేదు



**కోవూరు , ఆగస్టు 17 ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి నిద్ర లేచింది మొదలుకుని జనసేన నేత పవన్ కళ్యాణ్ నామస్మరణే తప్ప అభివృద్ధి పనులపై ఎటువంటి యావ లేదని జనసేన కోవూరు నియోజకవర్గ కేర్ టేకర్స్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, జి. హరికుమార్‌రెడ్డిలు తీవ్రంగా దుయ్యబట్టారు. కోవూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసి సమావేశంలో వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర పేరుతో ఇపనపటికే మూడవ సారి చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి ఊహించని స్పందన వస్తుందని, దీనిని చూసి తట్టుకోలేక వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు తమ ఇష్టాను సారంగా మాట్లాడుతున్నారన్నారు. పవన్ కళ్యాణ్ మూడు పెళ్లిళ్లు చేసుకుంది వాస్తవమేనని, నాలుగు, ఐదు పెళ్లిళ్లు చేసేందుకు కోవూరు ఎమ్మెల్యే కంకణం కట్టుకున్నారని విమర్శించారు. కోవూరు నియోజకవర్గంలో ఇసుక, మట్టి , గ్రావెల్ మాఫియా జరుగుతున్నా దాని గురించి పట్టించుకునే వారే లేరన్నారు. సంబంధిత శాఖ అధికారులు సైతం అధికార పార్టీ నాయకులకు అడుగులకు మడుగులు ఒత్తుతున్నారన్నారు. స్తంభానికి చీర కట్టినా దానిని కూడా ప్రసన్నకుమార్‌రెడ్డి వదిలేది లేదని, జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా కథలు కథలుగా చెబుతున్నారన్నారు. అదేవిధంగా ఆయన మంత్రిగా ఉన్నప్పుడు ఆయన చేసిన రాసలీలలు ప్రజలందరికీ ఎరుకేనన్నారు. మా పార్టీ అధినేత మాకు క్రమ శిక్షణ నేర్పారే తప్ప పక్క వ్యక్తులను దుర్భాషలాడమని ఏనాడు కూడా చెప్పిన దాఖలాలు లేవన్నారు. చిరుతపులి దాడిలో చిన్నారి లక్షిత మరణిస్తే దానిపై కూడా కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి లక్షిత తల్లిదండ్రులను విచారించాలని, తనకేదో అనుమానాలు ఉన్నాయని చెప్పడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వీరంతా మహిళలు కాదా అని పేర్కొన్నారు. ఇప్పటికైనా కోవూరు ఎమ్మెల్యే తమ పార్టీ అధినేతను ఇష్టానుసారంగా మాట్లాడడం మానుకోకపోతే జనసైనికులే ఆయనకు బుద్ధి చెప్పే రోజు దగ్గరలో ఉందన్నారు. రాష్ట్రంలో వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యే చేసిన అవినీతి భాగోతాన్ని ప్రజాకోర్టులో పెడతానంటే దానికి కోవూరు ఎమ్మెల్యేకు ఉలుకెందుకన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన విజయదుందుభి ఖాయమని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజానీకం మార్పు కోరుకుంటున్నారని, రానున్న ఎన్నికల్లో వైసీపీ దురాఘతాలను ప్రజలే చక్కబెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు మండల జనసేన అధ్యక్షుడు అల్తాఫ్, బుచ్చి మండల అధ్యక్షుడు మాధవ్, ఉపాధ్యక్షుడు ప్రసాద్, జిల్లా కార్యదర్శి ఎం. పవన్, జనసైనికులు రఘు, సతీష్, మోహన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మాధవ్‌రెడ్డి, వెంకీ, తదితరులు ఉన్నారు.

## జిల్లాలో సహజ వనరులను ఇబ్బడిముబ్బడిగా దోచేస్తున్నారు



**కోవూరు , ఆగస్టు 17 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఉన్న సహజ వనరులను ఇబ్బడిముబ్బడిగా దోచేస్తు అధికార పార్టీ నేతలు బడా పెట్టుబడి దారులుగా మారిపోతున్నారని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్‌కుమార్‌పేర్కొన్నారు. కోవూరు మండలంలోని పలు గ్రామాల్లో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధరల పెరుగుదల, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కళాజాతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నో జాతీయ స్థాయిలో అవార్డులు పొంది రైతులకు ఎంతోమేలు చేసిన కోవూరు షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వాలు పూర్తిగా పట్టించుకోవడం మానేశాయని, దానిని ప్లాట్లుగా అమ్మి విక్రయించేందుకు ఈ ప్రభుత్వం చొరవ చూపడం దారుణమన్నారు. రాష్ట్రంలో పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగి, నిత్యావసర వస్తువులతో పాటు కూరగాయల ధరలు సైతం సామాన్యుడికి అందుబాటులో లేవన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నేతలు వెంకమరాజు, శేషయ్య, దయాకర్, ఎస్‌కే బాబు, సుబ్బారావు, బుజ్జయ్య, తదితరులు ఉన్నారు.

## ఆడుదాం ఆంధ్ర విజయవంతం కావాలి



**కోవూరు , ఆగస్టు 17 ప్రభాతవార్త :** గ్రామ స్థాయిలోని క్రీడాకారులను వెలికి తీసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి చేపట్టనున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలు అక్టోబర్ 2వ తేది ప్రారంభం కానున్నాయని, వీటిని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా సమిష్టి కృషి అవసరమని ఎంపీడీవో శ్రీహరి అ న్నారు. కోవూరులోని ఎంపీడీవో కా ర్యాలయంలో గురువారం ఆయన ఆడుదాం ఆంధ్ర క్రీడలపై మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి పోటీల వలన గ్రామీణ ప్రాంత యువతలో దాగి ఉన్న క్రీడల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా కోవూరు మండలంలోని ఏయే ఉన్నత పాఠశాలల్లో ఏయే క్రీడలు నిర్వహించాలో ఈ సందర్భంగా ఒక ప్రణాళికను రూపొందించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎం. దేవిక, పీఈటీలు రమేష్‌బాబు, ఫిజికల్ డైరెక్టర్ రమేష్, తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శి గైర్హాజరుపై ఎంపిడివో ఆగ్రహం



**బిట్రగుంట, ఆగస్టు 17 ప్రభాతవార్త** బోగోలు మండలం తాళ్ళూరు పంచాయతీ కార్యదర్శి విధుల్లో ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరుకావడం పట్ల ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాళ్ళూరు గ్రామ సచివాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో పంచాయతీ కార్యదర్శి విధి నిర్వహణ సమయంలో కార్యాలయంలో లేకపోవడంతో చార్జ్ మెమో జారీ చేశారు.సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటనకు వెళ్లేటప్పుడే మువ్‌మెంట్ రిజిష్టర్‌లో నమోదు చేసి వెళ్లాలని ఆదేశించారు. అనంతరం రికార్డులను పరిశీలించి ఆయుష్మాన్ భారత్ గురించి ఎఎన్‌యంలను వివరణ అడిగారు. ఆయుష్మాన్ భారత్ ఈకేవైసి పూర్తి చేయాలని ఆదేశించారు.

## గృహా నిర్మాణాలలో అలసత్వం తగదు



**వరికుంటపాడు,ఆగష్టు 17,ప్రభాతవార్త** :మండలంలో గృహానిర్మాణాలు చేపట్టంలో అలసత్వం తగదని కందుకూరు డిఎల్‌డిఓ పద్మజా అన్నారు.గురువారం మండలంలోని వరికుంటపాడు,తూర్పు బోయమ దుగుల,కాంచెరువు గ్రామాల్లో ఉన్న జగనన్న లేఅవుట్లను డిఎల్‌డిఓ పద్మజా,హౌసింగ్ ఎఈ ఎఫ్రాయిమ్ తో పరిశీలించారు.ఈ లేఅవుట్ల నందు త్వరితిగతిన పూర్తి స్థాయిలో నిర్మాణాలు ప్రారంభం అయ్యేలా చూడాలనీ అధికారులను ఆదేశించారు.ఇప్పటి వరకు 6 శాతం మాత్రమే పని జరగడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. **రికార్డులను అందుబాటులో ఉంచుకొండి .....**గ్రామ సచివాలయాల్లో పని చేసే సిబ్బంది తప్పని సరిగా రికార్డులను అందుబాటులో ఉంచుకుంటూ,ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని కందుకూరు డిఎల్‌డిఓ పద్మజా అన్నారు.వరికుంటపాడు,కాంచెరువు,తూర్పు బోయమడుగుల సచివాలయాలను ఆమె తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించింది.సిబ్బంది కి పలు సలహాలు సూచనలు అందజేసింది.ఈ కార్యక్రమములో వరికుంటపాడు సర్పంచ్ కొండెపోగు దిలీప్‌కుమార్,ఎంపిడిఓ విజయ్ భాస్కర్ రావు,హౌసింగ్ ఎఈ ఎఫ్రాయిమ్,ఎంపిడిఓ కార్యాలయ జూనియర్ సహాయకులు రామకృష్ణారెడ్డి ,వర్కు ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్ , పంచాయతీ కార్యదర్శులు సికిందర్, జిలానీ,మౌలాలి,పుష్పలతా, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సుధీర్ బాబు ,వెల్ఫేర్ అసిస్టెంట్ షంషీర్,బాల గంగులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి



**నెల్లూరు ఆగస్టు 17, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమౌతుందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. గురువారం నగరంలోని 13వ డివిజను అధ్యక్షుడు తానే మస్తాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమ ఇంటింటి ప్రచారంలో ముఖ్యఅతిధిగా పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిత్యావసర సరుకులు, బస్సు చార్జీలు, విద్యుత్ చార్జీలు విపరీతంగా పెరిగిపోయాయని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు వీటితో ఆర్థికంగా చితికిపోయారని నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి దుర్బర పరిస్థితుల్లో నిరుపేదలు, సామాన్య, మధ్యతరగతి ప్రజల కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలనే ఆలోచనతో చంద్రబాబు విజయవాడలో ఈ మధ్య జరిగిన మహానాడులో మహిళలకు ప్రత్యేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, దీంతో ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదుగుదలలోకి వస్తుందన్నారు. మహిళలు బాగుంటేనే దేశం, రాష్ట్రం కూడా బాగుంటుందన్నారు. నారాయణ స్థానికులందరితో మాట్లాడుతూ గతంలో నేను నగరానికి చేసిన అభివద్దిని దృష్టిలో ఉంచుకుని రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించి మీకు సేవ చేసుకునే భాగ్యం కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తిరుపతి, శ్రీకృష్ణ, పావురాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ కన్వీనర్లు నియోజకవర్గ సమావేశం



**కందుకూరు ఆగస్టు 17, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గం వైసీపీ సచివాలయ కన్వీనర్లు, జేసీఎస్ కన్వీనర్లు సమావేశం గురువారం కందుకూరులో నిర్వహించారు.ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని సమావేశాన్ని ప్రారంభించారు.

నియోజకవర్గ పరిశీలకులు కొమ్మూరి కనకారావు,జేసీఎస్ రాష్ట్ర కన్వీనరు పి.శివశంకర్‌రెడ్డి, జిల్లా జేసీఎస్ కన్వీనరు మహేష్‌తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం, లింగసముద్రం,గుడ్లూరు, ఉలవపాడు, కందుకూరు మండలాల కన్వీనర్లు పాల్గొన్నారు.

## నేడు ప్రైమరీ అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటీ సభ్యుల అవగాహన సదస్సు



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 17, ప్రభాతవార్త** ఇనిస్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటీవ్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ప్రైమరీ అగ్రికల్చరల్ క్రెడి ట్ సొసైటీ సభ్యులకు ఈనెల 18వ తేదీన ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నెల్లూరు నగరంలోని టౌన్ హాల్‌లో అవగాహన కార్యక్రమం జరుగుతుందని జిల్లా సహకారశాఖాధికారి బి.సుధాభారతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రారం భిస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సహకార శాఖ కమీషనర్ శ్రీబాబు హాజరవుతారని తెలియజేశారు.

## నేడు 1008 శ్రీలక్ష్మి కుబేర డాలర్లతో ప్రత్యేక పూజ

**కోవూరు , ఆగస్టు 17 ప్రభాతవార్త** : కోవూరులో వెలసిన గ్రామ దేవత శ్రీ నాగరపమ్మ దేవస్థానంలో నిజ శ్రావణ మాసంలో అమ్మవారికి ప్రియమైన 1008 శ్రీలక్ష్మి కుబేర డాలర్లతో ప్రత్యేక పూజను శ్రావణ శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ వంశ పారంపర్య అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య తెలిపారు. ఈ నిజ శ్రావణ మాసంలో ఐదు శుక్రవారాల పాటు ఈ ప్రత్యేక పూజలు కొనసాగుతాయని, ప్రాత:కాలమునే అమ్మవారికి అభిషేకాలు, శ్రీలక్ష్మి కుబేర డాలర్లతో పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పూజల్లో పాల్గొన్న మహిళలకు అమ్మణ్ణి చీర, రవిక, 10 లక్ష్మీ కుబేర డాలర్లను అందజేయడం జరుగుతుందన్నారు.




# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు



**సైదాపురం ఆగష్టు 17 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనమోహన్‌రెడ్డిదేనని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటి డవలప్‌మెం ట్ ఛైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. మండల పరిధి లోని అన్నం రాజు పల్లి ఆర్ వైజిపాలెం, గ్రామాలలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళుతు ఆయా కుటుంబసభ్యులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటు ప్రభుత్వం ద్వారా పొందిన సంక్షేమపథకాల గురించి వివరిస్తు లబ్దిదా రులకు బుక్‌లేట్‌ను అందించారు. అలాగే ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు వెంటనే అధికారులకు అదేశాలు ఇచ్చారు.అనంతరం వారు మాట్లాడుతు ప్రజా సంక్షేమమే ద్యేయంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన లబ్దిదారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు మన్నారపు రవికుమార్,మండల జెసిఎస్ కన్వీనర్ గుంట మడుగు శ్రీనివాసరాజు, వైసిపి జిల్లా నాయకులు దాసరిరాజు శంకరరాజు, నాయకులు ప్రబాకర్‌రెడ్డి, జనార్ద న్‌రాజు, అభిరాజు, కమల పూడి సుబ్బారెడ్డి,వివేక్‌రెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# "మహీంద్ర" నూతన కమర్షియల్ వర్క్‌షాపు ప్రారంభం



**నెల్లూరు,ఆగస్టు17 ప్రభాతవార్త-విద్య** వినియోగదారులకు మెరుగైన సర్వీసును వేగవంతంగా అందించేందుకు తమ సంస్థ వర్క్‌షాపులను అభివృద్ది చేయటం జరుగుతుందని మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీ సౌత్ ఇండియా జోనల్ హెడ్ షన్ముఖ్ సింగ్ కైరా పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక అయ్యప్పగుడి సెంటర్‌లోని మహీంద్రా షోరూం బాలాజీ ఏజన్సీస్ అండ్ ఇండస్ట్రీస్‌లో 33 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన కమర్షియల్ వర్క్‌షాప్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిదిగా పాల్గొని ప్రా రంబించారు. ఈ సందర్బంగా షన్ముఖ్ సింగ్ మాట్లాడుతు తమ సంస్థ నుండి వినియోగదారులకు కావాల్సిన అన్నీ రకాల వాహనాలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. మారుతున్న కాలనికి అనుగుణంగా అన్నీ డిజిటల్ వాహనాలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయని, వీటికి సర్వీసులు చేసేందుకు వర్క్‌షాపులను కూడా అత్యాధునిక సాంకేతికతో ఆదునీకరిస్తున్నామన్నారు. ఇందులో భాంగా నెల్లూరులో నూతన కమర్షియల్ వర్క్‌షాపును ఆదునీకరించటం జరిగిందన్నారు. ఇక కమర్షియల్ వాహనదారులకు మెరుగైన, వేగవంతమైన సర్వీసును అందించనున్నామన్నారు. ఆర్‌సిసిఎం వినయ్‌కుమార్ మాట్లాడుతు వినియోగదా రులకు ఉత్తమ సర్వీసును అందించేందుకు అందరూ కృషిచేయ్యాలన్నారు. అందరూ కష్టపడి పనిచేసి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. బాలాజీ ఏజన్సీస్ అండ్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ అనుమకొండ రవీంద్రనాధ్, మేనేజింగ్ పాట్నర్ అను మకొండ నరేంద్ర నాద్‌లు మాట్లాడుతు జిల్లాలోకి కమర్షియల్ వాహన దారులకు మెరుగైన సేవలు అం దించనున్నామన్నారు. నూతన సాంకేతిక వాహ నాలకు సర్వీసును వేగంగా చేసేందుకు వర్క్‌షాపును ఆదునీకరించటం జరిగిందన్నారు. ఏక కాలంలో అనేక వాహనాలను సర్వీసు అందించే విశాల మైన ప్రాంగణం, నిపుణులైన టెకీ న్షియన్స్ తమ ఉన్నార న్నారు. గత అనేక సంవత్సరాలుగా నమ్మకమైన సర్వీసును అందిస్తున్న తమ సంస్థను జిల్లా వాసులు మరింత ఆదరించాలని వారు కోరారు. సర్వీస్ డిజిఎం అబ్దుల్ అజీజ్, మేనేజర్ విశ్వనాద్, ఆడిటర్

# ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన డిఎస్పీ



**ఉలవపాడు,ఆగస్టు17,ప్రభాతవార్త** ఆటో డ్రైవర్లు పాటించాల్సిన విధివిధానాలపై గురువారం కందుకూరు డిఎస్పీ రామచంద్రరావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె ప్రాంతాలకు ఎక్కువగా ఆటోలోనే ప్రయాణికులు ప్రయాణిస్తుంటారన్నారు.ఆటో డ్రైవర్లు సంబంధించిన పేపర్లను ఫోర్స్‌లో ఉంచు కోవాలని సూచించారు.నేరాలను నివారించాలంటే ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం పాటిం చాలని తెలిపారు.ఉలవపాడు సబ్ ఇన్స్పెక్టర్ బాజిరెడ్డి మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని,మద్యపానం సేవించి ఆటో నడపకూడదని,అన్ని ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలని,విధిగా ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ యూనిఫామ్ తప్పనిసరిగా ధరించాలని,అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ఊహించని షాక్



**చేజర్ల, ఆగస్ట్17ప్రభాతవార్త:** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి ఊహించని షాక్ ఎదురైంది. పలు గ్రామాల్లోని కాలనీల మహిళలు తమ సమస్యలను ఏకరువు పెడుతూ నిలదీశారు. గురువారం ఆయన చేజర్ల మండలంలోని ఎన్.కండ్రిక, ఎగువ కండ్రిక , గాలిపాళెం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈపర్యటనలో భాగంగా ఎన్‌వికండ్రికలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకి చేదు అనుభవాలు ఎదురయ్యాయి. గ్రామంలో పలు సమస్యల ఎమ్మెల్యేకు వివరించారు. గిరిజన కాలనీలో ఉంటున్న సుమారు 50కుటుంబాలకు ఎలాంటి అంతర్గత రహదారులు, డ్రైనేజీలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నిలదీశారు. వర్షాకాలం ప్రారంభమైతే బురదనీటిలో తిరగాల్సి వస్తుందన్నారు. సాయంత్రం 6గంటలు దాటితే ఒకరింటికి ఒకరం వెళ్ళలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పడమటికండ్రిక కు చెందిన ప్రధాన రహదారి అంతర్గత రహదారులు అధ్వాన్నంగా ఉండడంతో గ్రామస్తులు నిలదీశారు. దీంతో ఎమ్మెల్యే సర్దిచెప్పారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, సచివాలయ అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆక్రమణల తొలగింపునకు వ్యాపారులు సహకరించాలి

**అనుమసముద్రంపేట, ఆగస్ట్17ప్రభాతవార్త:** మండలంలోని ఏఎస్‌పేటలో వెలసియున్న శ్రీఖాజారహమతుల్లా నాయెబే రసూల్ వారి దర్గా కు వచ్చే యాత్రికుల సౌకర్యార్థం ఆక్రమణలను తొలగించేందుకు ఏఎస్‌పేట పంచాయతీ కార్యదర్శి యస్దాని బాషా శ్రీకారం చుట్టారు. గురువారం మండల తహసిల్దార్ రమణారావ్ , ఎంపిడిఓ భాస్కర్ , సంగం సిఐ రవినాయక్, ఎస్ఐ నరేష్ , సర్పంచ్ , వైసిపి నాయకులు జిలానీ బాషా లు స్థానికులతో కలసి రోడ్డు విస్తరణ చేసి కగరఖానా వద్దనుండి ఆనకట్టవరకు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం 18అడుగులు ఉన్న రోడ్డును 30అడుగులు వెడల్పు చేసేందుకు స్థానిక వ్యాపారులు అంతా సహకరించాలని కోరారు. శుక్రవారం ఉదయం 9గంటలకు ఆక్రమణల తొలగింపు పంచాయతీ తరపున ప్రారంభిస్తామని , రోడ్డుకిరువైపులా ఉన్నత ఆక్రమణదారులు,



స్థానిక వ్యాపారులు ముందే స్వచ్ఛందంగా ఆక్రమణలు తొల గించాలన్నారు. పంచాయతీ అధికారులు, పాలకులు పాల్గొన్నారు.